# రైతు సంఘం 'మహా సభ' నిర్వహణకు మార్గదర్శక సూత్రాలు

## ఆంధ్ర ప్రదేశ్ కరవు సంసిద్ధతా పథకం (పల్లె జీవం)

**రైతు సంఘం 'మహా సభ' అంటే ?**

రైతు సంఘం సభ్యుల వార్షిక సర్వ సాధారణ సమావేశమే మహా సభ. ఈ సభలో రైతు సంఘం డైరెక్టర్లు సంఘం పని తీరును, ఆడిట్ నివేదికల వివరాలను తమ సభ్యులతో పంచుకుంటారు, రాబోయే సంవత్సరానికి రైతు సంఘం చేపట్టదగిన విభిన్న కార్యకలాపాలను రైతు సంఘం సభ్యులందరితో కలిసి చర్చిస్తారు.

**మహా సభ ఎందుకు నిర్వహిస్తారు?**

పరస్పర సహాయ సహకార సంస్థల చట్టం ప్రకారం, రైతు సంఘాల ఆర్థిక లావాదేవీలను నిర్దిష్ట వ్యవదిలోపల ఆడిట్ చేయించాల్సి ఉంటుంది. ఈ ఆడిట్ ముగిసిన తరువాత, రైతు సంఘం డైరెక్టర్ల బోర్డు ఆడిట్ చేయించిన ఆర్థిక వివరాలను తమ సభ్యులకు తెలియచేయాలి. అదే క్రమంలో నిర్దిష్ట వ్యవధిలో ఆదాయ పన్ను శాఖకు రిటర్నులను నివేదించాలి. వీటి కోసమే, రైతు సంఘం సర్వ సభ్య సమావేశాన్ని 'మహా సభ' పేరిట నిర్వహిస్తారు.

**మహాసభ నిర్వహణకు ఏర్పాట్లు**

- *సమావేశానికి తుదిరూపు ఇవ్వడానికి రైతు సంఘం బోర్డు డైరెక్టర్ల సమావేశం; అందులో చర్చించి, నిర్ణయాలు తీసుకునే ప్రధాన అంశాలు:*
    - సమావేశంలో తీర్మానాలపై ఓటు వేయడానికి అర్హత ఉన్న సభ్యుల జాబితా రూపొందించి, దానిని రైతు సంఘం నోటీసు బోర్డు మీద అతికించడం ( మాక్స్ చట్టం,1995లో పొందుపరచిన అర్హత ప్రమాణాల మేరకు దీనిని నిర్ణయించాలి)
    - మహా సభ నిర్వహణకు ముందుగానే రైతు సంఘం ఆడిటర్ నివేదికను తీసుకోవడం.

o మహా సభ నిర్వహణకు అయ్యే ఖర్చుల కోసం అవసరమైన తీర్మానం చేయడం.

o మహా సభ జరిగే తేదిని నిర్ణయించడం (సాధారణంగా మార్చి-జూన్ మధ్య కాలంలో దీనిని నిర్వహించాలి).

o బోర్డ్ డైరెక్టర్ పదవికి పోటీపడే అభ్యర్థుల అర్హత ప్రామాణికాలను నిర్ణయించడం

o ప్రస్తుత బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల పనితీరును చర్చించడం

o వార్షిక నివేదిక రూపొందించడం

- మహా సభ నిర్వహణకు సంబంధించిన అది ఎప్పుడు జరుగుతుంది, ఎజెండా అంశాలు ఏమిటి అనే వివరాలను రైతు సంఘం సభ్యులకు కనీసం 15 రోజుల ముందు తెలియచేయాలి.
- మహాసభకు ఆయా ప్రభుత్వ అధికారులు (జిల్లా సహకార అధికారి), సహాయక సంస్థ (ఫెసిలిటేటింగ్ ఏజన్సీ) సిబ్బంది (సంస్థాగత అభివృద్ధి, సామర్థ్య పెంపుదల)ని కూడా మహా సభకు ఆహ్వానించడం

## మహాసభ సెషన్ల తీరు

*మహాసభ నిర్వహణ తీరు మామూలుగా ఈ కింద తెలిపిన సెషన్ల వారీగా ఉంటుంది.*

| క్ర.సం | మహా సభలో సెషన్లు | రైతు సంఘ ప్రతినిధులు |
|---|---|---|
| 1 | ప్రారంభోపన్యాసం | సి.ఇ.ఓ. |
| 2 | గత ఏడాది రైతు సంఘం పని తీరు | అధ్యక్షులు |
| 3 | ఆడిట్ నివేదిక | సి.ఇ.ఓ. |
| 4 | వార్షిక కార్యాచరణ ప్రణాళిక | సెక్రటరీ/ కార్యదర్శి |
| 5 | రైతు సంఘం బోర్డు డైరెక్టర్ల ఉపన్యాసాలు | బోర్డు సభ్యులు |
| 6 | ముఖ్య అతిథి ఉపన్యాసం | అధికారులు |
| 7 | రాబోయే ఆర్థిక సంవత్సరానికి కొత్త ఆడిటర్ ఎంపిక | జనరల్ బాడీ |

| | | |
|---|---|---|
| 8 | మ్యాక్స్ చట్టం ఉప నిబంధనల మేరకు రైతు సంఘం డైరెక్టర్ల బోర్డులోకి కొత్త సభ్యులను ఎంపిక చేయడం | జనరల్ బాడీ |
| 9 | రైతు సంఘం డైరెక్టర్ల బోర్డు సభ్యుల పాత్ర, బాధ్యత నిర్ణయించడం | జనరల్ బాడీ |

***నోట్*** *: పైన తెలిపిన కార్యకలాపాలు/నిర్ణయాలు అన్నింటినీ జనరల్ బాడీ ఆమోదించాలి.*

## ఆశించే ఫలితాలు

***మహా సభ తరువాత వచ్చే ఫలితాలు ఈ కింద విధంగా ఉంటాయి.***

- రైతు సంఘానికి కొత్త బోర్డ్ డైరెక్టర్లు ఎంపిక కోసం ఎన్నికలు జరుగుతాయి. ఓపెన్ బ్యాలెట్ పద్ధతి కాకుండా రహస్య బ్యాలెట్ పద్ధతిలో ఈ ఎన్నికలు జరుగుతాయి. రైతు సంఘం బోర్డు డైరెక్టర్ల ఎంపిక జరుగుతుంది.
- రాబోయే ఏడాది కాలానికి తమకు కేటాయించిన నిధులను ఎలా ఖర్చు పెట్టబోతున్నారనే దానిపై రైతు సంఘం సభ్యులకు ఒక ప్రణాళిక రూపంలో స్పష్టత వస్తుంది.
- మహా సభలో తీర్మానం జరిగిన తరువాత 15 రోజుల లోపల రిటర్నులు దాఖలు చేయడానికి రైతు సంఘం బోర్డు అంగీకరిస్తుంది.
- *రైతు సంఘం దాఖలు చేసే రిటర్నులలో ఈ కింద తెలిపిన వివరాలు ఉంటాయి.*
    - బోర్డు సభ్యుల వివరాలు
    - ఆడిట్ నివేదిక
    - వార్షిక కార్యాచరణ ప్రణాళిక
    - కవరింగ్ లెటర్
- రైతు సంఘం దాఖలు చేసిన డాక్యుమెంట్లపై జిల్లా సహకార అధికారి సంతకం చేసి ఆమోదం తెలుపుతారు. ఆ డాక్యుమెంట్లను రైతు సంఘం భద్రపరుస్తుంది.
- సమావేశం సెషన్ వివరాలను రైతు సంఘం ఈ కింద తెలిపిన రీతిలో నమోదు చేస్తుంది.

# నిర్వహించిన మహా సభల వివరాలు

**ఆంధ్ర ప్రదేశ్ కరవు సంసిద్ధతా పథకం (పల్లె జీవం)**

**టు,**

**సి.ఓ.ఓ., ఎ.పిడి.ఎం.పి.**

**గుంటూరు**

తేది: ____________________

,

***విషయం : ఎ.పి.డి.ఎం.పి. – మహా సభ నిర్వహణ***

.........................................................(రైతు సంఘం), ..........................................మండలం, ...................................... జిల్లా, నిర్దేశిత నిబంధనల మేరకు మహా సభ నిర్వహించిందని తెలుపుతున్నాం.

మహా సభలో చేసిన తీర్మానాలు రైతు సంఘం సభ్యులు చేసుకున్న ఒప్పందం పరిధిలో ఉన్నాయని మేం ధృవీకరిస్తున్నాం.

| | |
|---|---|
| ______________<br>రైతు సంఘు అధ్యక్షుడు | ______________<br>ఎఫ్.ఎ. టీం లీడర్ |
| ______________<br>రైతు సంఘం బోర్డు సభ్యుడు | ______________<br>ఎల్.ఎఫ్.ఎ. టీం లీడర్ |

## I. రైతు సంఘం వివరాలు

| |
|---|
| రైతు సంఘం పేరు: తేది : |
| సహాయక సంస్థ (ఎఫ్.ఎ.) పేరు : |
| ప్రధాన సహాయక సంస్థ (ఎల్.ఎఫ్.ఎ.) పేరు : |
| జిల్లా : |

## II. చర్చించిన అంశాలు – తీసుకున్న నిర్ణయాలు

- 
- 
- 
- 
- 
- 
- 
- 
- 
- 
- 
- 

## III. 2019-2020 ఆర్థిక సంవత్సరానికి బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల వివరాలు

| క్ర.సం. | బోర్డు సభ్యుడి పేరు | నిర్వహించే పాత్ర | ఎంపికైన సభ్యుడు (పాత / కొత్త) | సంతకం |
|---|---|---|---|---|
| 1. | | | | |
| 2. | | | | |
| 3. | | | | |
| 4. | | | | |
| 5. | | | | |
| 6. | | | | |
| 7. | | | | |
| 8. | | | | |
| 9. | | | | |
| 10. | | | | |
| 11. | | | | |

| | | | | |
|---|---|---|---|---|
| 12. | | | | |
| 13. | | | | |
| 14. | | | | |
| 15. | | | | |

## IV. సభ్యుల హాజరు

| క్ర.సం. | సమావేశానికి హాజరైన సభ్యుల సంఖ్య | హాజరు కాని సభ్యుల సంఖ్య |
|---|---|---|
| | | |